


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 17 జూన్ 2024 8 పేజీలు


# త్యాగానికి ప్రతీక ఈద్ అల్ అజ్ హ



## - నేడు బక్రీద్ వేడుకలు

## - ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన ఈద్గాలు

**సూర్య మెట్‌పల్లి:**

త్యాగానికి, దేవునిపై భక్తికి బక్రీద్ పండుగు తార్కాణంగా నిలుస్తోంది. అల్లాహ్ ఆదేసం ప్రకారం ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్ ను (ఖుర్బాని) బలి ఇవ్వడానికి తీసుకెళ్లే సాంప్రదాయాన్ని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు. ఇస్లాంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ముస్లింలు చేయవలసి ఉంటుంది. ఈ నెల ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రపత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరుతారు. హజ్ యాత్రకొరకు సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మస్జిద్ ఉల్ హరామ్‌లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షణలు చేసి మసీదులో ప్రార్థనలు చేస్తారు. ప్రపంచంలోని ముస్లింలందురూ కాబా వైపు తిరిగి నమాజు చేస్తారు. దీనినే ఖిబ్లా అని కుడా అంటారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమౌతారు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు

2 లో

# కాట్నపల్లి ఘటన హేయనీయం

## - నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు

## - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి రైస్ మిల్‌లో జరిగిన ఘటన అమానుషమని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో మమత ఇండస్ట్రీస్ వద్ద చిన్నారిపై జరిగిన సంఘటన ప్రదేశాన్ని మంత్రులు దుదిళ్ళ శ్రీధర్ బాబు, సీతక్క పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పరిశీలించి ఘటన వివరాలను రామగుండం సీపీ శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ (మిగతా 2లో)



### బాధ్యతలు స్వీకరించిన

# సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2 లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**





### తొలకరి జల్లులు...

# ఆరుద్ర మెరుపు....

## - ఆరుద్ర పురుగు ఆగమానం..రైతుల కళ్ళలో ఆనందం..

**సూర్య గంభీరావుపేట**

ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదటగా గుర్తుకు వచ్చేది ఆరుద్రపురుగులే.. వాతావరణం చల్లబడి తొలకరి జల్లులు కురవగానే నల్లటి నేలపై ఎర్రని బొట్లుగా మెరుస్తూ (మిగతా 2లో)



# జగిత్యాల జిల్లా కలెక్టర్ గా బి.సత్యప్రసాద్

## - షేక్ యాస్మిన్ భాష నుండి బాధ్యతల స్వీకరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా ఆదివారం రోజున శ్రీ బి.సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో షేక్ యాస్మిన్ బాషా ను బదిలీ చేస్తూ, ఆమె స్థానంలో బి. సత్య ప్రసాద్ ను ప్రభుత్వం నియమించింది. ఆదివారం రోజున IDOC లో బదిలీ పై వెళ్తున్న షేక్ యాస్మిన్ బాషా (మిగతా 2లో)



# కరీంనగర్ బస్టాండ్లో మహిళ డెలివరీ

## - సహకరించిన ఆర్టీసీ సిబ్బంది

2 లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



# త్యాగానికి ప్రతీక ఈద్ ఉల్ అజ్ హ

**సూర్య మెట్‌పల్లి:**

రంజాన్‌లాగే బక్రీద్ పండుగను కూడా ఖుద్బా (ధార్మిక ప్రసంగం)తో ఈద్గాలో సామూహిక ప్రార్థనలు జరుపుతారు. ఆ తరువాత వారు నెమరు వేసే జంతువులను (ఒంటె, మేక, గొర్రె, ఎద్దు) మాత్రమే ఖుర్బానీ (బలి) ఇస్తారు. బలి ఇచ్చిన తరువాత దానిని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని పేదలకు, మరొక భాగాన్ని బంధువులకు పంచుతారు. ఇంకొక భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు. ముస్లింలు త్యాగానికి ప్రతీకగా ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు.

## త్యాగానికి గుర్తుగా...

**ముఫ్తి అబ్దుల్ మోయిజ్ శాంజి. మత గురువు, .**



ఇస్లాం క్యాలెండర్‌లో జిల్ హిజ్జా మాసం పదో రోజున 'ఈదుల్–ఉల్–జుహ' (బక్రీద్)ను నిర్వహిస్తారని ముఫ్తి అబ్దుల్ మోయిజ్ షమీ ఇమామ్ తెలిపారు. ఒక మహోన్నత త్యాగానికి గుర్తుగా ఈ పండుగను ముస్లింలు జరుపుకొంటారని, అదే ఇబ్రహీమ్, ఇస్మాయిల్‌ల త్యాగమని, దైవాజ్ఞను పొందిన ఇబ్రహీమ్ తన ఏకైక సంతానమైన ఇస్మాయిల్‌ను దైవ ప్రసన్నత కోసం బలి ఇవ్వడానికి సిద్ధపడతాడని తెలిపారు. అది 'దైవాజ్ఞ' అని తెలుసుకున్న ఇస్మాయిల్ కత్తి కింద తన శిరస్సును సంతోషంగా పెడతాడని, ఈ అనుపమానమైన, అమూల్యమైన త్యాగానికి గుర్తుగా తమ ప్రాణాలను అల్లాహ్ మార్గంలో త్యాగం చేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని ఖుర్బానీ ద్వారా ముస్లింలు చాటుతారని తెలిపారు. ఒకసారి ఇబ్రహీమ్ తన ప్రియమైన కుమారుణ్ణి జిబహ్ (బలి) చేస్తున్నట్టు కలలో చూశారని, వెంటనే దాన్ని దైవాజ్ఞగా తలచి, తన ముద్దుల కుమారుణ్ణి జిబహ్ చేయడానికి తీసుకువెళ్ళారని, నిర్ణీత ప్రదేశంలో, కళ్ళకు వస్త్రం కట్టుకొని జిబహ్ చేయడం ప్రారంభించారని తెలిపారు. అల్లాహ్ ప్రసన్నుడై ఒక గొర్రె పోతును పంపించారని, ఇస్మాయిల్‌ను ఆ గొర్రెపోతు పక్కకు జరిపి ఆయన స్థానంలో జిబహ్ అయిందన్నారు. అల్లాహ్ దైవదూతలందరినీ హాజరుపరిచి, "నా ఆజ్ఞను అందుకున్న ఇబ్రహీమ్ తన కుమారుణ్ణి జిబహ్ చేయడానికి వెనుతియ్యలేదని చెప్పాడని, ఆ రోజు నుంచి ప్రళయదినం వరకూ ఖుర్బానీని ఇస్లాంలో భాగం చేశాడని, తరువాత, ఇబ్రహీమ్ చేతుల మీదుగా తన గృహాన్ని (కాబాను) అల్లాబ్ ఈ భూమిపై నిర్మింపజేశాడని తెలిపారు. ఆ రోజు నుంచి హజ్ యాత్రను విధిగా చేయడం జరిగిందని, ఇబ్రహీమ్, ఇస్మాయిల్ ఇటుకలపై ఇటుకలు పేరుస్తూ కాబా గృహాన్ని నిర్మించారని, సత్యంపై నిలబడడం, దానికోసం ప్రాణాలను అర్పించడానికైనా వెనుకాడకపోవడం, దైవాజ్ఞ కోసం కుమారుణ్ణి సైతం త్యాగం చెయ్యడానికి సిద్ధపడడం, సత్యం కోసం స్థిరంగా నిలబడమే పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు కాగా బక్రీద్ పండుగ సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# కాట్నపల్లి ఘటన హేయనీయం.

(మొదటి పేజీ తరువాయి)

బీహార్ కి చెందిన కామాంధుడు చిన్నారిని అత్యాచారం చేసి హత్య చేయడం అమానుషమని, ఈ ఘటన పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎంపీ, సహచర ఎమ్మెల్యేలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. నేరం చేసిన వ్యక్తులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని, సభ్య



సమాజం తలదించుకునేలా, మానవ జాతి క్షమించరాని నేరాన్ని నిందితుడు చేశాడని, పూర్తి స్థాయి వివరాలు తెలుసుకునేందుకు మంత్రి స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలతో వచ్చి చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించామని అన్నారు. చిన్నారి దారుణ హత్యను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. ఈ కేసులో నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో త్వరిత గతిన శిక్ష పడే విధంగా ఆధారాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. మంత్రులు వెంట రామగుండం సీపీ శ్రీనివాసులు, డిసిపి ఎం.చేతన, ఆర్డీవో గంగయ్య, ఏ.సి.పి.లు గజ్జి క్రిష్ణ, రమేష్, సిఐ. క్రిష్ణతో పాటు పలువురు పోలీస్ అధికారులు ఉన్నారు.

# పసిపాప ఘటనపై ప్రభుత్వం సీరియస్...

### - ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణకు ఆదేశం... - నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు..
### - బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.. - మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో ఆరు సంవత్సరాల బాలికపై జరి గిన అత్యాచారం, హత్య ఘట నను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితుడికి కఠిన శిక్ష అమలయ్యేలా చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. ఆదివారం కాట్నపల్లి గ్రామంలో మమత ఇండస్ట్రీస్ వద్ద ఇటీవల 6 ఏళ్ళ పసిపాపపై జరిగిన సంఘటన ప్రదేశాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు, చింతకుంట విజయరమణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంఘటనపై మంత్రుల బృందం ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామ గుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు, సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ తల్లిదండ్రుల వద్ద నిద్రపోతున్న పాపను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేయడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.డ్రగ్స్, గంజాయి, మాద ేక ద్రవ్యాలకు అలవాటు పడినవారు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నారని అన్నారు. డ్రగ్స్, గంజాయిని ఉక్కు పాదంతో అణిచి వేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని, వ్యక్తి యొక్క ఆరోగ్యంతో పాటు సమాజానికి సైతం డ్రగ్స్, గంజాయి నష్టం చేస్తున్నాయని అన్నారు. నేరం చేసిన వ్యక్తులకు సరైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని, భవి ష్యత్తులో పోలీసు కార్యక్రమాలు పటిష్టం చేస్తా మని, బాధిత కుటుంబానికి అండగా ఉం టామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ ఆరేళ్ల పాపపై అత్యాచారం, హత్య జరిగిన సంఘటన కలిచి వేసిందని అన్నారు. బాలిక అదృశ్యంపై సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి తనిఖీలు చేపట్టే లోగా జరగరాని ఘోరం జరిగిపోయిందని విచారం వ్యక్తం చేశారు. పోలీసులు విస్తృతంగా గాలి పచర్యలు చేపట్టి నింది తుడిని పట్టుకున్నప్పటికీ అప్పటికే ఆ బాలిక చనిపోవడం జరిగిందని అన్నారు. ఇకపై పరిశ్రమలలో పని నిమిత్తం వచ్చే వారి పూర్వ పరాలు పరిశీలించిన తర్వాత పనిలోకి తీసుకోవడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి త్వరితగతిన శిక్ష పడేలా విధంగా ఆధారాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ బాధిత కటుంబానికి సంబంధిత రైస్ మిల్ యజమాన్యం నుంచి ఐదున్నర లక్షల రూపాయల పరిహారం ప్రభుత్వం తరఫున రెండున్నర లక్షల పరిహారం అం దించాలని నిర్ణయించడం జరిగిందని తె లిపారు. అదేవిధంగా పాప తండ్రికి ఉద్యోగం తో పాటు సొంతిల్లు మంజూరు, వారి రెండో పాప చదువు బాధ్యతలను ప్రభుత్వం తీసుకుంటుందని తెలి పారు. ఈ పర్యటనలో మంత్రులు, ఎమ్మెల్యేల వెంట రామగుండం సీపీ శ్రీనివాసులు, డిసిపి ఎం.చేతన, ఆర్డీవో గంగయ్య, ఏ.సి.పి.లు గజ్జి క్రిష్ణ, రమేష్, సి.ఐ.క్రిష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ఆదివారం ఉద్యోగ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. అంతకుముందు ఆయన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్ళగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ , ఆలయ ఇంచార్జీ ఈఓ రామకృష్ణ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయగా, అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. అక్కడి నుంచి కలెక్టర్ నేరుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ కు చేరుకొని బాధ్యతలు స్వీకరించగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు కలెక్టర్ ను కలిసి పూల మొక్కలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## జగిత్యాల జిల్లా కలెక్టర్ గా బి.సత్యప్రసాద్

(మొదటి పేజీ తరువాయి)

నుండి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖాల అధికారులు, సిబ్బంది కొత్త కలెక్టర్ కు పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.రాంబాబు, రెవిన్యూ డివిజనల్ అధికారులు పి. మధుసూదన్, ఆనంద్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్టాండ్లో మహిళ డెలివరీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బస్టాండ్లో మధ్యప్రదేశ్ ప్రయాణికురాలు కుమారి(36)అను మహిళ వరంగల్ పాయింట్ దగ్గర బస్సు ఎక్కడానికి వచ్చి ఇక్కడే పురిటి నొప్పులు వచ్చినాయి.దానితో అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బంది ఆ మహిళకు చెట్టు కింద డెలివరి చేసారు. 108కు సమాచారం ఇవ్వడంతో వారు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ కు తల్లి పిల్లను పంపించినారు.

## తొలకరి జల్లులు... ఆరుద్ర మెరుపు....

(మొదటి పేజీ తరువాయి)

పొలం గట్లలో కనిపిస్తాయి. వర్షాలు కురుస్తుండడంతో ఈ మృగశిర కార్తె లోనే ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తుంటాయి.రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసే పర్యావరణ నేస్తాలు ఆరుద్ర పురుగులు. నేటి తరానికి ఇవేమిటో తెలియదు. కానీ పల్లెటూర్లలో ఉండే పెద్దవారికి 30 ఏళ్లు పైబడిన వారందరికీ పురుగులు ఏమిటో అవి తీసుకొచ్చే సమాచారమేమిటో స్పష్టంగా తెలుసు. ఇవి రైతుల దుప్పులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. ఏ రైతు వీటిని చంపడు.దేవతలకు వరణదేవుడికి ప్రతిరూపకంగా వీటిని భావిస్తారు. అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు కురిసే కాలం అవుతుందనుకుంటేనే మనుషులకు కనిపిస్తాయి. ఈ ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడతాయని సంకేతం చెరువుల కుంటలు ప్రాజెక్టులు నిండుతాయని రైతుల్లో నమ్మకం ఉంటుంది..

## న్యాయ సేవల్లో న్యాయవాదుల పాత్ర కీలకం

### -పేద ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు
### -దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పేద ప్రజలకు న్యాయ సేవలను మెరుగైన స్థాయిలో అందించేందుకు న్యాయవాదుల పాత్ర కీలకంగా ఉండాలని దుద్దిల్ల శ్రీను బాబు సూచించారు. టీపీసీసీ లీగల్ సెల్ మాజి కన్వీనర్ చందుపట్ల రమణ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు క్రీ.శే. బండ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె మహిళా న్యాయవాది బండ మాధురి ఏర్పాటు చేసిన న్యాయ సేవా కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి దుద్దిల్ల శ్రీను బాబు ప్రారంభించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న బండ మాధురి నీ అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉన్నంత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు.

# అరుంధతి రాయ్‌కి ఇచ్చిన నోటీస్‌లను ఉపసంహరించుకోవాలి

## -సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**

గత 10 సంవత్సరాల క్రితం చేసిన వ్యాఖ్యలను బుచిగా చూపిస్తూ ఢిల్లీ లెఫ్టినెట్టు గవర్నర్ ఉపచట్టం క్రింద ఇచ్చిన నోటీస్ లు వెంటనే ఉపసంహరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రశ్నించే మేధావి వర్గాన్ని కావాలని కుట్రపూరితంగా అణిచివేయలని బీజేపీ ఇలాంటి వేధింపులకు పాల్పడుతుందన్నారు. దేశంలో బిజెపి పాసిస్ట్ విధానాల వల్ల అభ్యుదయ బావాలు కల్గిన వ్యక్తులను నిర్బంధిస్తే దేశ అభివృద్ధికి నష్టం అన్నారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజానీకం నిరసిస్తూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అరుంధతి రాయ్ విచారణ అనుమతిని తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం



ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ వ్యవసాయ పెట్టుబడి సాయం ఎకరాకి ఇస్తానన్న 7500/-కోసం రైతులు ఎదురుచూస్తున్నారని వెంటనే రైతులు అకౌంట్లో డబ్బులు వేయాలని, అన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు, గుట్టలకు రైతుబంధు వేయొద్దన్నారు. రైతు రుణమాఫీ వెంటనే చేయాలని, బ్యాంకులు రుణాల పేరుతో రైతులకు నోటీసులు ఇస్తూ వేధింపులు చేస్తున్నారని గుర్తు చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు. మహిళలకు నెలకు ఇస్తానన్న 2500/- ఇవ్వాలని అన్నారు. ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనిప్రభుత్వన్నీ కోరారు. గత ప్రభుత్వ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అరులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ ఇంత స్థలం లేని నిరుపేదలకు 200 గజాలు స్థలం కేటాయించి, నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రెస్ మీట్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం , జిల్లా కమిటీ సభ్యులు యూ.శ్రీనివాస్, సుంకరి సంపత్ ,జి. రాజేశం,డి. నరేష్ తరితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో ఆదివారం గౌడ కులస్తులు పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా జరుపుకున్నారు. బోనాలను పురస్కరించుకొని మహిళలు బోనాలను తలపై పెట్టుకుని డప్పుచప్పుళ్ల మధ్య పూనకాలతో పోచమ్మ దేవాలయానికి తరలి వెళ్లారు. అక్కడ పోచమ్మ తల్లి వద్ద పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం మహిళలు తమ పసుపు, కుంకుమలను తల్లి కాపాడాలని వేడుకొని కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు కుమార్, రవీందర్, సారయ్య గౌడ్, సతీష్, సుదర్శన్, ఎల్లయ్య, ప్రసాద్, శ్రీధర్, రామ్ శంకర్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంబలి కేంద్రానికి 50 రోజులు

## - ప్రజల నుండి విశేష స్పందన

**సూర్య, వీణవంక**



ఇటీవల ప్రారంభిం చిన అంబలి కేంద్రం గడిచిన 50 రోజుల నుండి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఆదివారం 50వ రోజు తెలంగాణ ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ నెల్లి శంకర్ ముదిరాజు అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి కి కరీంనగర్ నుండి వచ్చి తన వంతుగా అరటి పండ్లు పంపిణీ చేశారు. త్రాగునీరు సరఫరా, రాగుల జావ (అంబలి)పంపిణి చేశారు. స్వర్గీయ పూదరి ఓదెలు, స్వర్గీయ రాలు పూదరి కళ్యాణి ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పూదరి మల్లమ్మ, పూదరి సమ్మయ్య - పద్మ, రాజేష్, సాయి ప్రియ, పూదరి కుమార్ - శరణ్య, మణిదీప్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని కొనియాడారు. మాకు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించిన సంస్థ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన సుదర్శన్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను చొప్పదండి మండల బిజెపి అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఢిల్లీలోని కేంద్ర హెూం శాఖ కార్యాలయంలో కలిసి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నుండి ప్రస్థానం మొదలుపెట్టి తెలంగాణ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. కేంద్ర మంత్రి స్థాయిలో దేశానికి సేవలందించే స్థాయికి ఎదిగిన బండి సంజయ్ కుమార్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల శ్రేణులకు పిలుపునిచ్చారు.

# విద్యానగర్ శ్రీ బాల భక్త ఆంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం విద్యానగర్ నవీన కుర్మ వాడలో గల శ్రీ బాల భక్త ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. దేవాలయాల ఆవరణ లో కమిటీ సభ్యుల ముఖ్య సమావేశంలో ఇట్టి కార్యవర్గం ఏర్పాటయింది. దేవాలయ కమిటీ అధ్యక్షులుగా ఏల్కపల్లి బీరయ్య, ప్రధాన కార్యదర్శిగా దానే అశోక్, కోశాధికారిగా సాయిల్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సంద మహేష్ ల నియామకం జరిగింది. దేవాలయ అభివృద్ధి కోసం తగిన కృషి చేస్తామని నూతన కమిటీ బాధ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజా సమస్యలపై మంత్రి పొన్నం ప్రజాదర్బార్

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండల కేంద్రములో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలములోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజల యొక్క సమస్యలను సావధానంగా విని సంబంధిత శాఖల అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిస్కారం చేశారు. ప్రజలతో సాదా సీదాగా పలు అంశాలపై చర్చించారు. ప్రజలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, మంత్రిగా రెట్టింపు భాద్యతతో హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి చొరవ, పనితీరుతో మండల ప్రజలు హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమములో స్థానిక జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, చిటుమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 85 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అందించినారు.ఈ కార్యక్రమం లో లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్

**సూర్య, హుజురాబాద్**



ముస్లింలు పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పండుగ జరుపుకునే ఈద్గాలో ఆదివారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక ఏర్పాట్లను సందర్శించి పరిశీలించారు. పండగ సందర్భంగా ఈద్గాలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా వాటిని పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, హర్షద్, పలువురు మత పెద్దలు పాల్గొన్నారు.

# తాడికల్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో మహిళలు బోనాలతో డీజే పాటలతో ఊరేగింపు గా వెళ్లి.పోచమ్మ తల్లికి బోనాలు నైవేద్యంగా సమర్పించి పిల్లలు కొరిదండాలతో పెద్దలు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలలో గౌడ సంఘం అధ్యక్షులు మొలుగూరి మొగిలి, శ్రీను సభ్యులు పాల్గొన్నారు.

# బి ఫార్మసి విద్యార్థికి విద్య ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం లోని ఆర్నకొండకు చెందిన మ్యాకల ప్రవళిక అనే బి ఫార్మసీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినికి విద్యా ఫౌండేషన్ వారు రూ :36,155 ల ఆర్థిక సహాయం అందించారు. ప్రవళిక తల్లిదండ్రులు ఇద్దరు ఇటీవల మరణించగా తాత నానమ్మ వద్ద ఉంటుంది. 10వ తరగతి కస్తూర్బా స్కూల్ లో చదివి 10 /10 జీపీఏ సాధించింది. ఇంటర్మీడియట్ లో 920 మార్కులు ఎంసెట్ లో పది వేల లోపు ర్యాంక్ తో బి ఫార్మసీ లో ఫ్రీ సీటు పొందింది.కాగా నిరుపేద కుటుంబం కావడంతో హాస్టల్ ఫీజు సైతం కట్టలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో విద్య ఫౌండేషన్ ను సంప్రదించగా ఫౌండషన్ సభ్యులు ఆర్నకొండకు వెళ్లి విచారించి వారు చెప్పినవి నిజమేనని నిర్ధారించిన అనంతరం దాతల సహకారంతో 36,155 రూపాయలు సేకరించి ఇచ్చారు.ప్రవళిక కు మొదటి సంవత్సరం కూడా 35502 రూపాయలు ఈ విద్యా ఫౌండేషన్ వారే ఇచ్చారు.నిరుపేద అనాధ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్య ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి, రామకృష్ణ ,ఫౌండేషన్ సభ్యులు పైడా మహేష్,కటుకం నారాయణ,తాటిపెల్లి శివ,మహేశుని మల్లేశం,సామల వెంకటేష్,వల్లాల జగన్,దాసరి మునిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## -కళ్యాణ మహెూత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**



వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మేళా తాళాలు నడుమ,భక్తుల భగవాన్ నామ స్మరణ మధ్య మండలంలోని కిష్టంపేట గ్రామంలో గల శ్రీ భక్త మార్కండేయ సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండువగా జరిగింది.ఇట్టి కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పాలక మండల సభ్యులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ జాన సారిక గంగాధర్,మాజీ ఎంపీటీసీ మొరపు శంకరయ్య,తాజా మాజీ సర్పంచ్ జానా స్వరూప గోపి, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోగినిపల్లి తిరుపతి గౌడ్,స్థానిక నాయకులు,కార్యకర్తలు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో పితృ దినోత్సవం.

**సూర్య జగిత్యాల**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫాదర్స్ డే(పితృ దినోత్సవం)వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయంలో పలువురు ఆదర్శ తండ్రులు కండ్లే గంగాధర్,అడప గంగారాం, దుబ్బేశం, సయ్యద్ యూసుఫ్,సింగం భాస్కర్,రాజ్ గోపాల్ చారి, కొక్కుల నారాయణ, సత్యం రావు,ఎం.డి. యాకూబ్,జనార్ధన్,పబ్బా శివానందం ,గంటేడి రాజ్ మోహన్,ఒజ్జల బుచ్చిరెడ్డి లను సన్మానించి,మెమొంటోలు అందించారు.ఈ



సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ బిడ్డలను కని పెంచి వారి భవిష్యత్ కోసం ఎన్నెన్నో త్యాగాలు చేసిన కొందరు తండ్రులు నేడు నిరాదరణకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దుస్థితి తమకు సైతం ఏర్పడుతుందనే వాస్తవాన్ని గ్రహించి ఆ కూతుర్లు,కొడుకులు తమ తల్లిదండ్రులను ఆదరించాలన్నారు.ప్రతి ఏటా జూన్ మూడవ ఆదివారంను ప్రపంచ వ్యాప్తంగా జరుపుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వి.ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.సత్యనారాయణ,మహిళా జేఏసీ జిల్లా కార్యదర్శి గంగం జలజ,విద్యార్థి జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమాచారి, సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్లు,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి విద్యుత్ ప్రజావాణి

**- ఎస్ ఈ సత్యనారాయణ**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని 35 సెక్షన్ ఆఫీసు లలో,9 సబ్ డివిజన్ ఆఫీసులలో, 5 అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసులలో, జగిత్యాల్, మెట్పల్లి డివిజన్ ఆఫిస్ లలో, విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి ఒకటి గంటల వరకు, జగిత్యాల జిల్లా సర్కిల్ ఆఫీస్ లో, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నామని జగిత్యాల సూపరింటెండెంట్ ఇంజనీర్ జి సత్యనారాయణ తెలిపారు. ఈ విద్యుత్ ప్రజావాణి ద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలు, నూతన సర్వీసుల కొరకు సమర్పించవలసిన పత్రముల వివరములు, విద్యుత్ అధిక బిల్లులు, కేటగిరి మార్పు, ఎక్కువ తక్కువ హెచ్చుతగ్గుల ఓల్టేజ్ ఇబ్బందులు, లూజు లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు ఫ్యూజులు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి నచో, కరెంటు మీటరు ఆగిపోయిన, కాలిపోయినచో, పాడైపోయిన సర్వీసు వైరు బదిలీకి, మొదలగు ఇబ్బందులు ఉన్నచో, విద్యుత్ వినియోగదారులు దగ్గరలో గల పైన తెలిపిన ఆఫీసులలో,ప్రతి సోమవారం నిర్వహిస్తున్న విద్యుత్ ప్రజావాహిని ద్వారా మీ సమస్యలు సత్వరమే పరిష్కరించుకోవచ్చని వారు సూచించారు.

## ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కాంగ్రెస్ నాయకులు దయాల శంకర్ కుమార్తె శ్రీ నిత్య మమతలు ఆదివారం ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కేక్ కట్ చేసి ఫాదర్స్ డే సంబరాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిప్పరి అనిత ఫాదర్స్ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మాజీ మున్సిపల్ చేర్మెన్ గిరి నాగభూషణం, పీసీసీ సెక్రెటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్, రాధకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**సూర్య మల్లాపూర్**



మండలంలోని మొగిలిపేట్ గ్రామానికి చెందిన గంధం లింగన్న(50) గురువారం గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగన్న కు గత కొన్ని సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగా లేదు కొన్ని నెలలుగా కిడ్నీ సమస్యతో భాదపడుతూ మానసిక ఆవేదనతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దింతో చికిత్స నిమిత్తం మెట్పల్లి లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మరణించాడని మృతుని భార్య గంధం లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

## విద్యుత్ షాక్ తో 3 ఎద్దులు మృతి

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపెల్లి లో ఆదివారం ముడు ఎద్దులు కరెంట్ షాక్ తో మృతి చెందినట్టు ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం శనివారం రాత్రి విచిన బలమైన ఎదురు గాలితో తుంగుర్ కండ్లపల్లి మద్యలో పొలాల మధ్య న కరెంట్ స్తంభం విరిగి పడిందనీ ఉదయం మేత కోసం అటువైపు వెళ్లిన ఎద్దులకు తెగిన విద్యుత్తు వైరు లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయన్నారు. ఉదయం పూట ఎటువైపు వెళ్ళిన గ్రామ రైతులు వైర్లు తెగిన విషయం గమనించి ఎలక్ట్రిక్ అధికారులకు తెలియజేయడం తో ఏఈ శ్రీనివాస్ లైన్ మెన్ ఎద్దులు మరణించిన స్థలాన్ని పరిశీలించి కరెంట్ సరఫరా పూర్తిగా నిలిపివేసి మరమత్తులు చేస్తున్నట్టు తెలిపారు. మృతి చెందిన ఎద్దులు పేద రైతులు అయిన పుదురి రాయమల్లు, నారపాక లచ్చన్న, నారాపక నర్సయ్య కు చెందినవి గా గుర్తించామన్నారు.రైతులు తమ పూర్తి జీవనదారం అయిన ఎద్దులు చనిపోవడంతో చాలా నష్టపోయామని తగిన నష్ట పరిహారం ఇప్పించి ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## తాజా మాజీ సర్పంచ్ల సమస్యలు పరిష్కరించాలి.

**సూర్య, రాయికల్**

తాజా మాజీ సర్పంచ్ ల సమస్యలు పరిష్కరించాలని రాయికల్ మండలం తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం సంఘం నాయకులు అన్నారు. గ్రామాల్లో తాము ఐదేళ్ల పరిపాలన కాలంలో గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశామని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తూ, అధికారులక ు,ప్రభుత్వానికి వారాధిలాగా పనిచేసామని,కానీ ప్రస్తుతం పదవి కాలం ముగిసినప్పటికీ ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్నామని,కానీ అధికారులు కానీ ప్రభుత్వం కానీ గ్రామాల్లో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు.అలాగే గ్రామాల్లో లక్షలు వెచ్చించి అభివృద్ధి పనులు చేసినప్పటికీ బిల్లులు సకాలంలో అందక ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు సర్పంచులు వాపోయారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని,అలాగే నూతన పాలకవర్గం వచ్చేవరకు, గ్రామపంచాయతీ పనులలో,సంక్షేమ పథకాల అమలులో తాజామాజీ సర్పంచులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించారు.ఈ సమావేశంలో సర్పంచ్ల ఫోరం నాయకులు బెక్కం తిరుపతి,జక్కుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య

**సూర్య మల్లాపూర్**



మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన చందనగిరి శ్రీనివాస్(45) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ కు ఆర్థిక సమస్యలు తలెత్తడంతో మద్యానికి బానిస అయ్యాడు. జీవితం మీద విరక్తి చెంది శనివారం అర్ధరాత్రి తన ఇంటి ముందు గల రేకుల షెడ్డులో చీరతో ఉరివేసుకొని మరణించినట్లు మృతుని భార్య చందనగిరి సంధ్యారాణి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...

**- ముప్పై ఏళ్ళ తర్వాత కలుసుకున్న స్నేహితులు..**

**సూర్య మెట్పల్లి:-**

దాదాపు ముప్పై ఏళ్ళ తర్వాత ఆ స్నేహితులు కలుసుకున్నారు...ఆ స్నేహితులు కలుసుకోవడమే కాకుండా ముప్పై ఏళ్ల క్రితం వారికి విద్య బుద్దులు నేర్పిన గురువులను సైతం ఒక్క చోటికి చేర్చారు. వారి కుశల ప్రశ్నలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. ఈ కలయిక పట్టణంలోని ఆర్ బీ ఫంక్షన్ హాల్ లో జరుగగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1993- 94 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు అపూర్వంగా కలుసుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయులు గంద్ర ఆనంద్ రావు, ఎల్మి అశోక్, వెంకటేశ్వర్లు, భాష రాములు, భూమయ్య తో పాటు మరికొంత మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూరం లక్ష్మణ్, వడ్డేపల్లి శివ కుమార్, అందే శ్రీనివాస్, బింగి యతేశ్వర్, నగేష్, ప్రవీణ్, రాంపల్లి జగన్, భూమేశ్వర్, రంగు శ్రీనివాస్ ఉన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర కళ్యాణం...

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు**

**సూర్య మెట్పల్లి:-**



పట్టణంలోని వెల్లుల్ల రోడ్డు లో గల వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మహాజన్ నరసింహులు దంపతులు కళ్యాణ పెద్దలుగా వ్యవహరించారు. వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంచాల రవీందర్, గంగుల మురళి, మహాజన్ లవకుమార్, శివకుమార్, రాజరాజేశ్వరి మహిళా సేవ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రీవెరిఫికేషన్ లో 10 జీపీఏ సాధించిన జిల్లా విద్యార్థి

**సూర్య జగిత్యాల**




ఎస్సెస్సి పరీక్ష పేపర్ రి వెరిఫికేషన్ లో జగిత్యాలలోని సూర్య గ్లోబల్ స్కూల్ విద్యార్థికి మార్కులు పెరిగి 10 జీపీఏ సాధించారు. జగిత్యాల పట్టణంలోని సూర్య గ్లోబల్ స్కూల్ విద్యార్థి నవ్వ రాజ్ కుమార్ కు ఎస్సెస్సి ఫలితాలలో సైన్స్ సబ్జెక్టులో 9 జిపిఏ రాగా ఆ విద్యార్థికి ఓవరాల్ గా 9.8 జీపీయే వచ్చింది. అయితే తాను పరీక్ష బాగానే రాశానని విద్యార్థి రీ వెరిఫికేషన్ చేయించారు. దీంతో విద్యార్థి సైన్స్ పేపర్ ను రివెరిఫికేషన్ చేయాగా 1 మార్కు పెరిగింది. దీంతో విద్యార్థి 10జిపీఏ సాధించినట్లుగా మార్కుల మేమోను ఎస్సెస్సి బోర్డు ఆదివారం జారీ చేసింది. సూర్య గ్లోబల్ స్కూల్ విద్యార్థికి రి వెరిఫికేషన్ లో 10 జిపిఏ రావడం పట్ల విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ బోయినిపెల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు హరిచరణ్ రావు మౌనికరావు తదితరులు అభినందించారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని శ్రీ దుర్గా దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వాణలో చండీహెూమము, అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త వాసం శివప్రసాద్, వాసం రణధీర్, ప్రముఖ వైద్యులు మిట్టపెల్లి రాజేష్, శ్రీలక్ష్మి,జుంబర్తి రమేష్, కొక్కుల మురళి, గురుడు లక్ష్మీపతి,సామల్ల సాయి, గుడ్ల శ్రీకాంత్, కొక్కుల ఆనంద్, ఇట్యాల శంకర్, ఊరడి నరేందర్, గుండేటి రాజారాం, గుండేటి అశోక్, గౌటి రోహిత్, గందె నవీన్, గుండేటి ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 17 జూన్ 2024


# అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ,అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇజ్జగిరి సాకేత్ డిమాండ్ చేశారు. రామగిరి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాఠ్యపుస్తకాలను అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని మరియు పాఠశాల లైసెన్స్ రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సాకేత్ అన్నారు.1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్-1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్నా వాటిని ఏ కార్పొరేట్



ప్రైవేటు పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు,స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజు,యూనిఫామ్ ఫీజు,బుక్స్ ఫీజు అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్-91 ప్రకారం కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు టెక్నో, ఈ టెక్నో,డిజి, టాలెంట్,ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల నడప వద్దని పాఠ్యపుస్తకాలను అమ్మొ వద్దని ఉన్న వాటిని కూడా కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాల పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి,స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న మరియు పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్ ,ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దు చేసి వారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల అఖిల్ గౌడ్, విద్యార్థి నాయకులు సునీల్ , ఆకుల వంశీ , శివ, విగ్నేష్, ఆశిష్ , సాయి వస్తవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన పెండెం నగేష్ అనే నిరుపేద ఇటీవల మృతి చెందారు. కాగా నగేష్ కుటుంబానికి ఆయన స్నేహితులు తలో కొంత పోగు చేసి రూ 20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అల్లం సతీష్. ఇరుకుల్ల వీరేశం. క్యాతం సంతోష్.జక్కుల సతీష్ తదితరులు పాల్గొన్నారు. వాట్సాప్ స్టేటస్ చూసి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చిన మిత్రులందరికీ ఇరుకుల్ల వీరేశం అల్లం సతీష్ లు తోటి మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## గడువులోగా పెళ్లి చేసుకోకపోతే...ఉద్యోగం నిలిపివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో మెడికల్ ఇన్వాలిడేట్ అయిన ఉద్యోగి కూతురు గడువులోగా పెళ్లి చూసుకోకపోతే ఉద్యోగం నిలిపివేస్తున్నారు. ఉద్యోగి అండ్ ఫిట్ అయిన తేదీ నుండి మూడు సంవత్సరాల లోపు కూతురు వివాహం చేసి, అల్లుడికి ఉద్యోగం పెట్టించాలనే నిబంధన ఉంది. ఈ నిబంధన మూలంగా సింగరేణి సుమారు 15 కుటుంబాలకు కారుణ్య%శీ% అందకుండా నిలిపినట్లు తెలిసింది. ఇలా ఉద్యోగం నిలిపివేసిన వారందరికీ, కుటుంబంలో అర్హులైన డిపెండెంట్ ఉంటే కారుణ్య ఉద్యోగం పెట్టించాలని లేదా ఎల్.ఎస్. పి , ఎం.ఎం.సి కి దరఖాస్తు చేసుకోవాలని నోటీసులు జారీ చేస్తున్నారు. ఇలాంటి విషయాలపై ఏఐటీయూసీ యూనియన్ స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుకుంటున్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ కు అభినందనలు తెలియజేసిన పోతరవేని క్రాంతి

**సూర్య, మంథని**



మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులుగా ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్‌కి బిజెపి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణ క్రాంతి కుమార్ శుభాకాంక్షలు అందజేశారు.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా భారీ విజయం సాధించిన మాజీ మంత్రి ఈటెల రాజేందర్‌ని హైదరాబాద్ లో పెద్దపెల్లి బిజెపి అధికార ప్రతినిధి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్, మంథని అధ్యక్షులు పోతరవేణ క్రాంతి కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**-అనారోగ్య బాధితునికి రెండు లక్షల పది వేల ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి**

**సూర్య, మంథని**



తెలంగాణ రాష్ట్ర ఐటి ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం, మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి చెందిన రోడ్డ రమేష్ కు 2,10,000 ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి చెందిన రోడ్డ రమేష్ ఎడమ కాలు సర్జరీ కి సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు, సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలియజేయగా, ఆయన వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల 10 వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి, మంత్రి ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రెండు లక్షల పది వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలుతెలియజేశారు.

## మోట్లపల్లిలో కప్పతల్లి ఆట

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామంలో ఆదివారం కప్పతల్లి ఆట ఆడారు. వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ గ్రామంలోని వీధుల్లో యువకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున కప్పతల్లి ఆట ఆడారు. గత పదిహేను రోజుల నుండి వర్షాలు కురవకపోవడంతో నాటిన విత్తనాలు మొలకెత్తడం లేదని ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు. వానమ్మ వానమ్మ ఒక్కసారి అయినా వచ్చి పోవమ్మా అంటూ పాటలు పాడుతూ కప్పతల్లి ఆట ఆడారు.అనంతరంగ్రామ సమీపంలోని జారు బండల వద్ద పాయసన్నము వండి వరుణ దేవుడికి అర్పించారు.కనీసం ఇప్పటికైనా వరుణదేవుడు కనికరించి వర్షాలు కురిపించాలని కోరుతున్నారు.

## చిన్నారిపై అఘాయిత్యం, హత్య, బాధాకరం

**-నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి**
**-ఇతర దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలను మన దేశంలో అమలు చేయాలి**
**-నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ చంద్రశేఖర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుని బహిరంగంగా ఉరి తీయాలని ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటా యని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన చిన్నారులపై, మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇలాంటి సంఘటనలు ప్రతి చోట జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కామంతో కళ్ళు మూసుకొని వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్పడమే కాకుండా హతమార్చడం బాధాకరమని అన్నా రు. పక్క దేశాల చట్టాలను మన దేశంలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. చిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, చిన్నారి కుటుంబానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాము అని . చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఒడేటి చంద్రశేఖర్ అన్నారు.

## మణుగూరుకే..... 60 ఆపరేటర్ పోస్టులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణిలో 60 ఈపీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి త్వరలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈనెల 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ 60 పోస్టులకు ఎంపికైన వారందరూ మణుగూరు డివిజన్ లోనే పోస్టింగ్ ఇవ్వాలని యాజ మాన్యం నిర్ణయించుకుంది. మణుగూరు డివిజన్ లో పనిచేస్తున్న ఆపరేటర్లు అందరూ రామగుండం రీజియన్ కు బదిలీ కోరుకుంటున్నారు. దీంతో ఉన్నతాధికారులపై రాజకీయ నాయకుల, యూనియన్ నాయకుల ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఈసారి నూతన రిక్రూట్ మెంట్ లో కౌన్సిలింగ్ లేకుం డా ఎంపికైన వారిని నేరుగా మణుగూరు డివిజన్ లో పోస్టింగ్ ఇవ్వనున్నారు.

## అభ్యర్థులు నిర్ణీత సమయం లో హాజరు కావాలి

**-ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



అంతర్గత ఇ.పి ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షల ను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగు తుందని, అభ్యర్థులు నిర్ణీత సమయం లో హాజరు కావాలనీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం-3 ఏరియా సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు ఈనెల 18 నుండి 20 వరకు జరిగే ఇ . పి ఆపరేటర్ ప్రాక్టికల్ పరీక్షలు పారదర్శకంగాను,ఎటువంటి అవకతవకాలకు ఆస్కారం లేకుండా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరుకావాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పరీక్షలకు హాజరుకావాలని తెలియజేశారు. ఉదయం 6 గంటల నుండి ప్రాక్టికల్ పరీక్షలు మొదలవుతాయని తెలియజేశారు.

## సింగరేణి స్టేడియం మూసివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంను ఈ నెల 17వ తేదీ సాయంత్రం నుండి 20వ తేదీ సాయంత్రం వరకు మూసివేస్తున్నట్లు అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈపీ ఆపరేటర్ పోస్టుల కొరకు డ్రైవింగ్ టెస్ట్ ఈ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. దీంతో లైబ్రరీ, యోగా,జిమ్,సీఅర్ క్లబ్,స్విమ్మింగ్ పూల్ మూసివేస్తున్నామని తెలిపారు. ఎవరు కూడా స్టేడియంలోకి రావద్దని ఆయన కోరారు.

# 7 ఎల్ఈపి గని ప్రమాద మృతులకు నివాళి

## -మృతుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చండి

## -ఐఎన్ టీయుసి నేత బి.జనక్ ప్రసాద్

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-7 ఎల్ఈపి గని ప్రమాద మృతులకు ఆదివారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టియుసి) సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ నివాళి ఘటించారు. ఈ సందర్భంగా ఆగనియ ఆవరణలో ఏర్పాటుచేసిన స్థూపం వద్ద మృతులకు నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 2003 జూన్ 16న సింగరేణి చరిత్రలోనే 17 మంది కార్మికులు జల సమాధి కావడం దురదృష్టకరమని అన్నారు. అధికారుల, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా జరిగిన ఈ ప్రమాదంపై నాడు హైకోర్టు చీఫ్ జస్టిస్ జరిపిన విచారణలో యాజమాన్యాన్ని



దోషిగా నిర్ధారించడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్య బాధిత కార్మిక కుటుంబాలకు ఇచ్చినటువంటి కొన్ని హామీలను మాత్రమే నెరవేర్చి ఆ తర్వాత వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, ఇది సరియైన పద్ధతి కాదని అన్నారు. మృతుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను యాజమాన్యం వెంటనే నెరవేర్చాలని, రక్షణ అందరి బాధ్యత అని, యాజమాన్యం యూనియన్ల సలహాలను విస్మరించకూడదని, తాము ఇచ్చిన సూచనలను తుంగలో తొక్కి నిర్లక్ష్యం వహించడం ద్వారానే 7ఎల్ఈపి ప్రమాదం జరిగిందని జనక్ ప్రసాద్ గుర్తు చేశారు. కార్మికుల ప్రాణాలతో యాజమాన్యం చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.నరసింహా రెడ్డి, జిల్లా అధ్యక్షులు దాస్, నాయకులు ఎండి.అక్రం, సదానందం, కొత్త సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**
మంత్రి పొన్నం ప్రభాకర్ పై, హుజురాబాద్ ఇంచార్జీ ప్రణవ్ బాబు పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులపై ఆదివారం హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ పై, యువ నాయకుడు ప్రణవ్ బాబు పై తప్పుడు ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. బూడిద లారీల తరలింపుకు మంత్రి పొన్న%శ%కు ఎలాంటి సంబంధం లేకున్నప్పటికీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కక్షతో ఆరోపణలు



చేస్తున్నాడని అన్నారు. సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు చేస్తున్న నాయకుల పై చర్యలు తీసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, నేరేళ్ళ మహేందర్ గౌడ్, మేకల తిరుపతి, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, మిడిదొడ్డి రాజు, చల్లూరి రాహుల్, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎర్ర రమేష్, దుబాసి బాబు, పెరుమాండ్ల బిక్షపతి, గాలిబు నరేష్, ఆలేటి సుశీల, పుల్ల రాధ, ఎర్ర రవీందర్, ఆవుల సంపత్, ఎండి. కరీమా, షీలగాని లక్ష్మీ, సమ్మెట సంపత్, గడ్డం రాఘవేంద్ర, మండ సాయి, కొమటి శ్రీనివాస్, ఉడుత ప్రణయ్, నర్సింగ్, ఆడేపు ఐలయ్య, ప్రతాప నాగరాజు, కందుల సందీప్, గంటా కిరణ్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, బండ నవీన్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఇమ్రాన్, గుండు ప్రశాంత్ యాదవ్, మోతే కుమార స్వామి, ఎండి. చాంద్ పాషా, ఎండి రియాజ్, ఎండి. సాదిక్, చేవుల సురేష్, బుర్ర రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి బోనాల పండగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు అనంతరం పోచమ్మ తల్లి బోనం ఎత్తుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ దారం ఆదిరెడ్డి మ్యాక లక్ష్మణ్ వంశీ రవి పాల్గొన్నారు.

## దేవాలయ కమిటి నుతన కార్యవర్గం ఏర్పాటు...

**సూర్య ఇబ్రహీంపట్నం**
ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి ని ఆదివారం ఎన్నుకున్నారు. 16 కుల సంఘాల నేతలు కమిటీ ఎర్పాటు చేసుకోని అలయకమిటీ చైర్మన్ గా బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షుడి గా కోటగిరి శ్రీనివాస్,కోశాధికారి గా గుడ్ల శ్రీధర్,రైటర్ గా కత్రోజి సాయికృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు గా రాధరపు దేవదాస్,ఆరే వినయ్,తొపారపు ప్రభాకర్,రౌతు నర్సయ్య,సున్నం బుమన్న,దొనికెన గంగన్నదాసరి రాజు,రాసమల్ల లక్ష్మి రాజం,పాతర్ల రెడ్డి,సుంకిసాల ధర్మగౌడ్,మగ్గిడి గంగారాం,బుక్య దత్త్రద్రి,బండమీద బుచ్చన్న లు ఉన్నారు. కమిటీ ఎర్పాటు అనతరం అతి పురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు. నుతన కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.



## దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్ర ఆవిష్కరణ

**సూర్య తిమ్మాపూర్**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గంగిపల్లి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా యాదగి రిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో ఈ నెల 18,19, 20 తేదీలలో మూడు రోజులపాటు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది కావున కరీంనగర్ జిల్లా నుంచి జిల్లాకు ఇచ్చినటువంటి కోటా ప్రకారం ఇరవై మంది డెలిగేట్స్ తో యాదగిరిగుట్టకు శిక్షణ తరగతులకు హాజరు కావల సిందిగా తెలపడం జరిగింది. తరతరాలుగా అణచివేత అంటరానితనం వివక్ష దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా ఆవిర్భవించింది. దళిత హక్కుల పోరాట సమితి సమాజంలో తరతరాలుగా అంటరానితనం అనే అవమానీయ దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితు లను సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి అణచివేతలను ఎదిరించి సమానత్వాన్ని సాధించేందుకు సంఘటితంగా చైతన్యం చేయ ుటకు ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర స్థాం ు రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 18 19 20 తేదీలలో జరిగే కార్యక్రమాలకు హాజరై దళిత అభివృద్ధికి తోడ్పడే విధంగా సూచనలు విని దళిత సమాజాన్ని మార్చుకొని భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు కొరకు పాటుపడతామని తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో దాసరి వేణు, అలవాల శంకర్ (హిట్లర్) గోపి మల్లేశం,యుగేందర్ కాత లక్ష్మీ రాజ్యం, మహేష్ శంకర్ దళిత సంఘం నాయకులు పాల్గొనడం జరిగింది.



## నేడు గోవింద నామాలతో కోలాట ప్రదర్శన

**సూర్య, హుజురాబాద్.**
ఈనెల 17వ తేదీ సోమవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్లో తపస్వి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సహస్ర (1008) మహిళా మణుల గోవింద నామాలతో కోలాట ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డాన్స్ మాస్టర్ చిలుకకూరి శ్వేత తెలిపారు. ఈ కోలాట నృత్యం చేసేవారికి గ్లోబల్ డివోషనల్ రికార్డ్ అందిస్తారని, ఈ కార్యక్రమానికి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వేద పండితులు హాజరవుతారని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ భూముల్లో ఆగని అక్రమ కట్టడాలు ....

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది..**

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలో ముత్తారం గ్రామం లో ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్ట డాలు వివరాల్లోకి వెళితే గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కు వెళ్లే సిసి రోడ్డు పక్కనే మంచి నీటి పైప్ లైన్ పైన ఆదివారం గ్రామంలో నూనె ఐలయ్య, నూనె రాజశేఖర్, ఇద్దరు వ్యక్తులు రాత్రికి రాత్రే అక్రమంగా పడహరి గోడ నిర్మాణం ఈ సంఘటన తెలిసిన గ్రామపంచాయతీ సిబ్బంది అక్రమ కట్టడాలను ఆపమని ఇద్దరు వ్యక్తులపై గ్రామపంచాయతీ కొళాయి సిబ్బంది కింసారపు రాజకుమార స్వామి పోలీసులకు ఫిర్యాదు.

## నేడు విధ్యుత్ సమస్యలపై ప్రజావాణి

**సూర్య ఎండపల్లి**
ధర్మపురి సబ్ డివిజన్ పరిది లో గల ధర్మపురి రాజారాంపల్లి , నేరెళ్ళ, వెల్గటూర్, , సెక్షన్ కార్యాలయాలలో అలాగే అసిస్టెంట్ డివిజనల్ ఇంజ నీర్, ధర్మపురి సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం విద్యుత్ ప్రజ ావాణి కార్యక్రమము నిర్వహించబడును. అని ఇట్టి కార్యక్రమంలో విద్యుత్ వినియోగ దారులు తమ సమస్యలు పరిష్కరించుకోవ లి సిందిగా అసిస్టె ంట్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్,టీ. సింధుర్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య,రాయికల్**
జగిత్యాల రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని రాయికల్ పట్టణము, రాయికల్,సారంగాపూర్, బీర్పూర్ మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ జగిత్యాల రూరల్ శాఖ ఏడీ ఈ డి హరీష్ తెలిపారు ఈ సందర్భంగా ఒక పత్రిక ప్రకటనలో వివరాలు తెలియజేస్తూ సిఎండి టీజీ ఎన్పీడీసీఎల్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ ప్రజావాణి నిర్వహించబడునని,ఇట్టి కార్యక్రమం సంబంధిత సెక్షన్ ఆఫీస్,సబ్ డివిజన్ ఆఫీస్ నందు నిర్వహించబడును అని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకొని,తమ సమస్యలను పరిష్కరించుకోగలరని ఆయన తెలిపారు.

## బోర్ వేశారు మోటర్ బిగించడం మరిచారు

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ ంలోత్రాగునీటి ఎద్దడిని నివారించేందుకు స్టేట్ డెవలప్మెంట్ ఫండింగ్ కింద బోర్ వెల్ వేసి దాదాపు నెల 15 రోజులు అవుతున్న బోరు మోటర్ ను ఇప్పటివరకు బిగించడం లేదని గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కోరుట్ల మండలంలో 8 బోర్లు మంజూరు కాగా వేసవిలో నీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేకంగాఈ యొక్క నిధుల ద్వారా ఆయా గ్రామాల కురాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చింది. కానీ వేసవి దాటిపోతున్న ఇప్పటివరకు ఆ యొక్క మోటార్ బిగించ లేదని అంజయ్య అన్నారు. ఇప్పటికైనా ఆ యొక్క మోటార్ను త్వరగా బిగించి కనెక్షన్ ఇవ్వాల్సిందిగా అధికారులకువిజ్ఞప్తి చేశారు.

## కోటేశ్వరస్వామీ సన్నిధిలో అడిషనల్ ఎస్పీ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ని జిల్లా అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పీని ఆలయ అర్చకులు శాలువా తో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట స్థానిక ఎస్ఐ ఉమసాగర్ ఉన్నారు.

# నూతన చట్టాలపై అవగాహనలో పాల్గొన్న వేములవాడ న్యాయవాదులు

## -ఐలు శిక్షణా తరగతుల్లో పాల్గొన్న వేములవాడ న్యాయవాదులు

**సూర్య, వేములవాడ టౌన్**

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఈనెల 15 ,16 తేదీలలో రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులకు నూతన చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులకు వేములవాడ బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో వృత్తి మెళుకువలు,రాబోయే కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ ను శాలువా కప్పి



సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం,ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్,సీనియర్ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్,గడ్డం సత్యనారాయణ రెడ్డి, అయిల్నేని కిషోర్ రావు, వేముల సుధాకర్ రెడ్డి,పెంట రాజు,నక్క దివాకర్,జంగం అంజయ్య,రేగుల రాజ్ కుమార్,బొడ్డు గంగరాజు,గుజ్జె మనోహర్,బొజ్జ నరేష్,బొడ్డు ప్రశాంత్ కుమార్,బొజ్జ మహేందర్,కాతుబంద నర్సింగరావు,సుంకపాక నవీన్, పంపరి శంకరయ్య,నేదురి అభిలాష్,కట్కూరు జనార్దన్, గోలి కిరణ్,కనికరపు శ్రీనివాస్, బీమా మహేష్ బాబు,పిల్లి నాగేందర్,మహిళ న్యాయవాదులు మొగిలి సుజాత జక్కుల పద్మ,బూర సరిత,తమ్మిడి అన్నపూర్ణ, పాల్గొన్నారు.

## ఉచిత నోట్ బుక్స్,క్యాష్ అవార్డ్స్ పంపిణీ

### -కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యుల,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం హైదరాబాద్ పట్టణంలోని అలియాబాద్ లోని మున్నూరు కాపు సంఘం ఆవరణలో పాత నగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నోట్స్ బుక్స్ పంపిణీ,మెరిట్ విద్యార్థుల క్యాష్ అవార్డ్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. అనంతరం మున్నూరుకాపు సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.

## గూడెం మున్నూరు కాపు సంఘము అధ్యక్షునిగా బొప్ప నర్సయ్య

**సూర్య, ముస్తాబాద్**



గూడెం గ్రామ మున్నూరు కాపు సంఘము మాజీ అధ్యక్షుడు బొప్ప శ్రీధర్ అధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ మున్నూరు కాపు సంఘము నూతన అధ్యక్షునిగా బొప్ప నరసయ్య,ఉపాధ్యక్షునిగా బొప్ప చిన్న వెంకటయ్య,శంకరయ్య, సహాయ ప్రధాన కార్యదర్శి గా బొప్ప తిరుపతి,తడకపెల్లి తిరుపతి,క్యాషియర్ గా లక్ష్మీరాజం,కార్యవర్గ సభ్యులుగా బొప్ప రాజయ్య,నిరంజన్,శ్రీనివాస్,సురేందర్,రవీందర్, నారాయణలు, నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్యను సన్మానించడము జరిగింది.

## శ్రీ మడేల్వేశ్వర ఆలయంలో బోరు మోటర్‌కు భూమి పూజ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మడేల్వేశ్వర స్వామి దేవాలయంలో బోరు మోటర్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. రజకుల ఆరాధ్య దైవం శ్రీ మడేల్వేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా బోర్ వేసేందుకు గరిపెల్లి జనార్దన్ లక్ష్మీ దంపతులు ముందుకు రాగా ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు నీటి ఎద్దడి అధికంగా ఉండడంతో గుర్తించిన జనార్దన్ రెడ్డి తన సొంత ఖర్చులతో బోరు, మోటారు ఏర్పాటుకు ముందుకు వచ్చి కులస్తుల సమక్షంలో భూమి పూజ చేశారు.

## రాజన్న సేవలో



## లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ని లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ రామకృష్ణ శాలువా కప్పి,లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఏఈఓ శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, ఇన్స్పెక్టర్ చెక్కిల అశోక్, వంశీ మోహన్ శర్మలు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య, వీణవంక:**



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ల పై కేసు నమోదు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండల పరిధిలోని గ్రామాలలో విలేజ్ పెట్రోలింగ్ డ్యూటీ చేస్తుండగా వీణవంక శివారులో 3 ట్రాక్టర్లు ఇసుక లోడ్ తో రాగా ఆ ట్రాక్టర్ల డ్రైవర్, ఓనర్ లను ఇసుక రవాణా చేయుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయా...? అని ప్రశ్నించగా ఏమి లేవని, దొంగతనంగా వీణవంక మానేరు వాగు లో నుండి తీసుకొని పోయి జమ్మికుంట పట్టణంలో అమ్మికుంటున్నాని ఓరేం సుగుణకర్, సురేష్, రెడ్డిమల్ల రాజయ్య, రాజు, ఓరేం అమృతయ్య, ప్రదీప్ లు తెలిపారు. ఆ ట్రాక్టర్ డ్రైవర్ లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు. మండల పరిధిలో గల గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు, వేరే మండలాల వారు ఎవరైనా వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## మలిదశ పోరాటాలకు రజకులు సిద్ధం కావాలి

**సూర్య, తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లో ఆదివారం తెలంగాణ రజక సంఘం మండల శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రజక సంఘా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మాట్లాడుతూ మలిదశ పోరాటానికి గ్రామస్థాయి నుండి రజకులు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం రజకులను అన్ని రంగాలలో అణచివేసిందని 1982లో ఏర్పడ్డ రజక కార్పొరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి కి బడ్జెట్ కేటాయించకపోవడం పాలకవర్గాన్ని నియమించక నిధులు కేటాయిస్తామని చెప్పడమే తప్ప అమలు కావడం లేదని తెలిపారు. రజక యువతకు 10 లక్షలు ఇవ్వాలని 50 సంవత్సరాలు దాటిన రజకులకు పెన్షన్ కల్పించాలని 250 యూనిట్ల వరకు మాఫీ ఇవ్వాలని రజకులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని వచ్చే అసెంబ్లీ సమావేశంలో జనగామ జిల్లా ను ఐలమ్మ పేరు పెట్టాలని ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని రజకులను ప్రత్యేకంగా గుర్తించాలని తెలంగాణ రజక విద్యార్థి,యువత మహిళలు మేధావులు భాగస్వాములై సంగం చేస్తున్న పోరాటంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, రజక యువజన సమితి మండల అధ్యక్షులు దుర్శెటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## వాసవి వనిత క్లబ్ సేవలు అభినందనీయం

### - చైర్ పర్సన్ రాధిక

**సూర్య, హుజురాబాద్**

వివిధ వర్గాల వ్యక్తులకు సేవలందించడంహుజురాబాద్ వాసవి వనితా క్లబ్ కార్యవర్గం అభినందనీయమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఐదుగురికి బ్లైండ్ స్టిక్స్, 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్స్, పేద వ్యక్తికి తోపుడు బండి,

# బక్రీద్ పండగకు నగరపాలక సంస్థ ద్వారా అన్ని ఈద్గాల్లో ఏర్పాట్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ముస్లి మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకోబోయే బక్రిద్ పండగ సందర్భంగా ఆదివారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు రేకుర్తి సాలేహనగర్ ఈద్గను సందర్శించారు. స్థానిక కార్పోరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఎంఐఎం కార్పోరేటర్లు, నాయకులతో కలిసి నగరపాలక సంస్థ ద్వారా చేసిన బక్రిద్ పండగ ఏర్పాట్ల ను తనిఖీ చేసి పరిశీలించారు. నగర వ్యాప్తంగా అన్ని ఈద్గల్లో నగరపాలక సంస్థ ద్వారా 22 లక్షల నిధులతో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మేయర్ యాదగిరి సునీల్ రావు సాలేహనగర్ ఈద్గ వద్ద చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. ఏర్పాట్లలో ఎలాంటి లోటు పాట్లు రాకుండ చర్యలు తీస్కోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ముస్లిం మైనార్టీలకు బక్రిద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... కరీంనగర్ నగర వ్యాప్తంగా ఉన్న సాలేహనగర్ ఈద్గ తో పాటు రేకుర్తి, చింతకుంట, మానేరు డ్యాం సమీపంలోని ఈద్గ, నగరంలోని పురాతన



ఈద్గాలను నగరపాలక సంస్థ కు చెందిన 23 లక్షలతో ఏర్పాట్లు చేశామన్నారు. ప్రశాంత వాతావరణం లో ముస్లింలు నమాజ్ చేస్కోని బక్రిద్ వేడుకలు ఘనంగా జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈద్గాలను పరిశుభ్రం చేయడంతో పాటు చలువ పందిల్లు, గ్రీన్ కార్పెట్లు, త్రాగు నీరు తదితర పనులన్ని పూర్తి సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు లేకుండా ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణం లో పండగను జరుపుకునేలా ఘనంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. నగరపాలక సంస్థ బాధ్యతగా హిందు ముస్లిం, క్రైస్తవ, సిక్కు లాంటి అన్ని మతాలను గౌరవించే విధంగా వారి వారి పండగలకు నగరపాలక సంస్థ ద్వారా నిధులు కేటాయించి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మా పాలకవర్గం వచ్చిన తర్వాత సర్వ మతాల వారికి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కావల్సిన వసతి సౌకర్యాలు కల్పించి... పండగలు ఘనంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నగరంలోని ప్రతి ఈద్గ వద్ద చలువ పందిల్లు, గ్రీన్ కార్పెట్లు, మంచి నీటి సౌకర్యం, కూలర్లు ఇలా కావల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. బక్రిద్ పండగ ను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. అంతే కాకుండా ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కురుబాని చేస్కుంటారు కాబట్టి ఆ ప్రాంతాల్లో సానిటేషన్ పరంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు సుధగోని మాధవి కృష్ణ గౌడ్, షకీరా అంజూమ్ బర్కత్ అలీ, గౌసియా బేగం అబ్బాస్ సమీ, షరీఫొద్దిన్, అఖిల్ ఫిరోజ్, ఎంఐఎం నేత సయ్యద్ హామీద్ హుస్సెన్, అజార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాన్నలకు నాన్నయి నడిపిస్తున్న నర్సయ్య గౌడ్....

**- మా అనాధ వృద్ధాశ్రమంలో ఫాదర్స్ డే వేడుకలు**

**సూర్య గంభీరావుపేట 02**

సృష్టిలో అమ్మ జన్మను ఇస్తే నాన్న జీవితాన్ని ఇస్తాడు. తప్పటడుగుల నుండి తోడై తడబాటు లేకుండా జీవిత ప్రయాణానికి దిక్సూచిగా నిలిచే వారే నాన్న. నాన్నంటే భవిష్యత్తు నాన్నంటే మార్గదర్శి నాన్న అంటే అనురాగం నాన్నంటే అండ నాన్నంటే భరోసా ఓర్పు ఓదార్పు నాన్నే అన్ని నాన్నే దైవం. సమాజంలో సమూన్నత స్థానములో నిలవాల్సిన నాన్నలు ఆఖరి మజిలీలో ఓంటరై ఓదార్చేవారు లేక బిక్కు బిక్కు మంటూ నిరాశ నిస్పృహాల నుండి నిలువెత్తు ధైర్యాన్ని ఇస్తూ నాన్నలకే తానే నాన్నై వేలు పట్టి నడిపిస్తూ నాన్నలను మురిపింప చేస్తున్నారు. మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్. ఫాదర్స్ డే సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో నాన్నలందరితో ఆనందంగా ఆత్మీయంగా నిర్వాహకులు ఆశ్రమంలో నాన్నలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ కన్న బిడ్డల కలలు





సాకారానికై అంకితమై అవిశ్రాంతంగా అనుక్షణం బిడ్డల భవితకై తపించే నాన్నలు చెర మాంకములో ఓంటారైన మాఅనాధ ఆశ్రమ నాన్నలకు నేను బిడ్డగా కాకుండా తండ్రిగా మారి వారికి ఆత్మస్థైర్యం కల్పించి అండగా నిలిచే అదృష్టం కలిగినందులకు చాలా తృప్తిగా ఉందని అన్నారు. నాన్న అనే పదంలో బలం ఉంది బాధ్యత ఉంది బరువు ఉంది అంతకన్నా గొప్పగా నమ్మకం ఉంది. బంధాల సుడిగుండంలో బాధ్యతల మరచి ప్రపంచాన్ని పరిచయం చేసిన నాన్నలను దూరం చేసుకోవద్దని మన జన్మకు కారణమై బ్రతుకు భరోసాను కల్పించిన తొలి గురువు దైవం అయిన నాన్నలను ఆశీర్వాదానికి ఎవరు దూరం కాకుండా మెదలాలి. మనదేశ కుటుంబ సంస్కృతికి సనాతన ధర్మానికి కొత్త ఊపిరిగా నేటి తరం నూతన రహదారులుగా నిలవాలని పిలుపునిచ్చారు. నాన్నలందరికీ ఫాదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు....

# రచనల్లో అద్భుత ప్రతిభ కనపరుస్తున్న..... పుల్లాచారి

**- పుల్లాచారి నాటకాలకు, కథలకు అనేక అవార్డులు**

**సూర్య, హుజురాబాద్**

ఆయన కథలు మన చుట్టూ జరుగుతున్న సంఘటనలే.... అందులో మనం కూడా ఉన్నట్టు అనిపిస్తుంది..... ఆయన రాస్తున్న నాటకాలు మన చుట్టూ జరుగుతున్న సన్నివేశాలే అనిపిస్తాయి.... సామాజిక అవగాహనతో సృజనాత్మకత శక్తిని, పరిశీలనను కలబోస్తూ కథలు, నాటకాలు రాస్తూ రచనల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు హుజురాబాద్ కు చెందిన రావుల పుల్లాచారి... హుజురాబాద్ పట్టణానికి చెందిన రావుల దశరథం - ఈశ్వరమ్మ దంపతులకు 1950 లో జన్మించిన రావుల పుల్లాచారి, బీకాం డిగ్రీ చేసి హిందీ లో విషారద పూర్తి చేశారు. ఇరిగేషన్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తూ సాహిత్య%శీ% పట్ల ఉన్న మక్కువతో నాటకాలు, కథలు, కవితలు, వ్యాసాలు రాయడం ప్రారంభించారు. ఆయన రాస్తున్న రచనలు సమాజంలో జరుగుతున్న సంఘటనలే ఇతివృత్తాలుగా ఉంటాయి. ఆయన రచనలు పెద్దపెద్ద పదాల సందులు, సమాసాలతో కాకుండా చూడ చక్కని భాషతో, తెలంగాణ



మాండలిక పదాలతో ఉంటాయి. జాతీయ, అంతర్జాతీయ కథా వస్తువులు సమస్యలతో కాకుండా పాటకున్ని కట్టిపడేసే సామాజిక అవగాహనతో కూడిన రచనలే ఆయన చేస్తారు. పుల్లాచారి రచనలు చదువుతున్నంత సేపు మనసు ఆనంద డోలికల్లో తెలియాడుతుంది అంటే అతిశయోక్తి కాదు. సాహిత్య రంగంలో ప్రస్తుతం చాలా మంది దూరంగా ఉంటు న్నప్పటికీ ఆయనకు భాష పై ఉన్న మక్కువ సమాజంపై ఉన్న ప్రేమ, తాను సమాజంలో ఒకడిగా ఉన్నందుకు కొంతైనా మార్పు చేయాలనే సదుద్దేశంతో ఆయన రచనలు ఉంటాయి. ఆయ న రచనలు కొన్ని అనుబంధాలను ప్రతిబింబిస్తే, ఆయన రాసిన కథలు గ్రామీణ నేపథ్యంలోని జీవితాలను ప్రతిబింబిస్తాయి. సాహిత్య రంగంలో ప్రతిభ కనపరుస్తున్న పుల్లాచారి తన రచనలకు అనేక అవార్డులు పొందారు. నంది అవార్డు సైతం పొందడం విశేషం. ఆయన రచనలు కొలిమి



చల్లారింది, దా బిస్సి, రచ్చబండ గచ్చు, పూత, ఈలేస్తున్న అడుగులు ఎటువైపు, శ్రామిక శపథం, ప్రేతాత్మ దిగిరా.., పతనం, దిక్కు పరుగులు, నాలోకి, వీలునామా తో పాటు మరిన్ని రచనలు కలవు. అప్పటి హెూంమంత్రి నాయిని నరసింహారెడ్డితో, సాంస్కృతిక సలహాదారు కెవి రమణాచారి తో సోమయాజులు తోపాటు అనేక మందితో అవార్డులు పొంది పుల్లాచారి శభాష్ అనిపించు కున్నారు. పుల్లా చారి వయస్సు 74 సంవత్సరాలు ఉన్నప్పటికీ మనస్సు, ఆలోచనలు, గతం, వర్తమానం, భవిష్యత్తుపై ఉండడం విశేషం. అందువల్లనే ఆయన రచనలు అందరినీ అలరిస్తుంటాయి.



# రాజన్నను దర్శించుకున్న నూతన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**- ఉద్యోగ బాధ్యతలు స్వీకరించడానికి ముందు రాజన్న దర్శనం**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించడానికి ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శనానికి విచ్చేశారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి,ఖీమ్యా నాయక్, ఆలయ ఇంచార్జి ఈఓ రామకృష్ణ పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఇంచార్జి ఈఓ రామకృష్ణ స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి,లడ్డూ ప్రసాదాలు అందజేశారు.



# మతసామరస్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా పండుగలను జరుపుకుందాం**

**-సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దు**

**-పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**



బక్రీద్ పండుగను రామగుండం కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, మతసామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ గుర్తు చేశారు. ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మసీదులు, దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా గత 15 రోజులుగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అభ్యంతరకర పోస్టులు పెడితే ప్రజలు అట్టి పోస్టులను చూసి వెంటనే ప్రతిస్పందించ కూడదని, సంయమనం పాటించి అట్టి పోస్టు లో ఉన్న నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని కోరారు. సామాజిక మాధ్యమంల్లో వచ్చే వదంతులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదని, ప్రజలకు ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించి నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో.. శాంతియుతంగా పండుగలను జరుపుకునే మన సాంప్రదాయాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసినా, ఫార్వార్డ్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.